# ఒపియాడ్స్ అండ్ డ్రగ్స్ అబ్యూస్ నియంత్రణపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్

విజయవాడ, జూలై 21:
ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ మరియు ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (EAGLE) సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ విజయవాడలో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఈగల్ ఐ.జి.పి. శ్రీ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్ గారు పాల్గొని, ఆపరేషన్ **GARUDA 2.0 – To Prevent Opioid & Drug Abuse** కార్యక్రమంపై వివరించారు. డ్రగ్స్ నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

- **"NO HARM TO OTHERS"** మీరు ఇచ్చే మందు దాని వల్ల ఏ ఒక వ్యక్తి నష్ట పోకూడదు , మరియు వారి కుటుంబం కోల్పోకూడదు.

- ఈ కార్యక్రమం పెట్టడానికి ముఖ్య కారణం నేను మీరు వేరు వేరు కాదు , మనం అందరం ఒక్కటే.

- ఎక్కడైనా తుఫాను వచ్చింది అంటే అక్కడ మెడికల్ అసోసియేషన్ వారు వుంటారు. భోజన పొట్లాలు పంచడం,అన్ని సేవా కార్యక్రమాల్లో మీరు వుంటారు.
- మన మెడికల్ అసోసియేషన్ వారు ఈ విష్యం లో ముందుంటారు.

- మనం, మన సొసైటీ, మనం అందర0 కలసి నిర్మించుకున్నాము మన వల్ల ఈ సొసైటీ నష్టపోకుడదు.

- కచ్చితం గా అందరు ఆలోచించండి దీని నుండి మనం ఎలా ముందడుగు వేయాలి ఎలా మనం సమాజం నష్ట పోకుండా చూడాలి.

- చిన్న ఉదాహరణ చెప్తా ఒక కొడుకు 10 వ తరగతి పరీక్షలలో ఫస్ట్ వచ్చి , ఉన్నత చదువులకోసం కాలేజీ కి వెళ్ళాడు అక్కడ NRX డ్రగ్స్ కు బానిస అయ్యాడు. పూర్తిగా ఎడిక్ట్ అయి చదువుని వదిలేసాడు, ఇప్పుడు ఆ తల్లికి ఎవరు సమాదానం చెప్పాలి .

- ముఖ్యం గా విధ్యా సంస్థలు దగ్గర వున్నా మెడికల్ షాప్ లకు వచ్చి ఎవరైనా మెడిసిన్ కొంటె ప్రిస్క్రిప్షన్ లేకుండ FIRST LINER DIFFENCE మొదటిగా అపగలిగేది మీరే.

- అప్పుడు మీరు డ్రగ్ కంట్రోల్ కి చెప్పవచ్చు లేదా ఈగల్ కాల్ సెంటర్ 1972 నెంబర్ కి అయిన తెలియజేయవచ్చు. మనం అందరం కలిస్తే నిషేదిత మందులను అపగలుగుతాం.

- ఈగల్ ప్రారంభం ఐనప్పటి నుండి రాష్ట్రం అంతట ఇప్పుడు గంజాయి కోసం యుద్ధమే జరుగుతుంది.

- మన ఆంధ్రప్రదేశ్ లో 11 మండలాలో సుమారు 375 గ్రామాలను మేము గుర్తించి మేము డ్రోన్స్ సర్వేలెన్స్ మరియు కార్డెన్ & సెర్చ్ ఆపరేషన్ మరియు అవేర్నెస్ కార్యక్రమాలు అదే విధం గా NDPS చట్టం గురించి చెప్పడం జరుగుతుంది.

- ప్రభుత్వం ఆల్టర్నేటివ్ క్రాప్స్ గురించి చెప్పడం ద్వార ఆంధ్రపదేశ్ గంజాయి సాగు లేదు.

- ఒరిస్సా లో గల 5 జిల్లాల నుండి మాత్రమే మనకు వస్తుంది. దాన్ని కూడా ఆపాలి.

- అదేవిధంగా ఇప్పుడు గంజాయి సాగు లేదు గనుగ ప్రభుత్యం **చైతన్యం** అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చింది.

- గత సంవత్సరం 45 లక్షల మొక్కల ను పంపిణి చేస్తే ఈ సంవత్సరం ప్రభుత్వం లక్ష్యం 2 కోట్ల మొక్కలు ఉచితం గా పంపిణి చేస్తుంది.

- అదే విధంగా సింతటిక్ డ్రగ్స్ కొకైన్ ,హెరాయిన్ MDMA కావచ్చు హైడ్రో గాంజా కావచ్చు వీటన్నిటి మీద మేము నిఘా పెట్టడం జరిగింది.

- ఎక్కడైె అతే మాకు బెక్వార్డ్ లింక్ వస్తున్నాయో ఇతర రాష్ట్ర లకు టీమ్స్ పంపించి వారి మీద చర్యలు తీసుకుంటున్నాం .

- ఇప్పుడు చెప్పేది NRX డ్రగ్స్ఇది త్వరగా ఈజీ గా దొరికే మెడిసిన్ దినికి ఒక రిజిస్టర్ పెట్టండి.

- చీటీ ఉంటేనే ఈ మందులు అమ్మండి లేకపోతే డ్రగ్ కంట్రోల్ గని ఈగల్ గాని సమాచారం ఇవ్వండి.

- విజిలెన్సు అండ్ ఎంఫోర్సుమేంట్ , డ్రగ్ కంట్రోల్ , ఈగల్, మెడికల్ అసోసియేషన్ కలిసి పని చేయాలి.

- ఈ రోజు భలమైన సంకల్పం తీసుకోవాలి.

- ➢ ఎవరైతే దారి తప్పి వుంటే వారికీ చెప్పండి తప్పు చేయవద్దని.
- ➢ ప్రిస్క్రిప్షన్ లేకుండ మందులు అమ్మమని సంకల్పం తీసుకుంటారని అని అందరిని  కోరుతూ ముగించారు.

ఈ సందర్భంగా **శ్రీమతి కె.జి.వి. సరిత, ఐపిఎస్ (DCP, NTR పోలీస్ కమిషనరేట్, విజయవాడ) గారు మాట్లాడుతూ:**

- ❖ మెడికల్ షాప్ ఓనర్స్ మరియు అసోసియేషన్ మెంబెర్స్  సరిగా రికార్డ్స్ మెయిన్ టైన్ చేయాలి.
- ❖ ప్రిస్క్రిప్షన్ లేకుండ NRX డ్రగ్స్ అమ్మవద్దు.
- ❖ ప్రిస్క్రిప్షన్ లోవున్న మందులు మాత్రమే అమ్మండి.
- ❖ డ్రగ్స్ వాడకంపై సమాజం మొత్తంగా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**శ్రీ కె. నాగేశ్ బాబు (SP – EAGLE, ఆంధ్రప్రదేశ్) గారు మాట్లాడుతూ:**

- ❖ ఈగల్ ఏర్పాటైన తరువాత రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ఎబ్యూస్ నివారణలో అనేక విజయాలు సాధించామని వివరించారు.
- ❖ భవిష్యత్తులో మన అందరం కలిసి పని చేయాలి.
- ❖ ఎక్కడ కూడా ఎక్కువగా NRSX డ్రగ్స్ అమ్మకుండా చూడండి.

**ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్** అధ్యక్షుడు **శ్రీ పి.వి.రత్నం** గారు మాట్లాడుతూ,

- ❖ ఫార్మసీ రంగం నుండి డ్రగ్ మిస్యూజ్  నివారణకు తమ సంఘం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.

కార్యక్రమ విజయవంతానికి సంఘం జనరల్ సెక్రటరీ **కె. కరుణ కుమార్ గుప్తా** మరియు **K S ప్రసాద్** గారు సమన్వయం చేశారు.

ఈ కార్యక్రమంలో ఈగల్ సభ్యులు మరియు కెమిస్ట్స్  అండ్ డ్రగ్ అసోసియేషన్‌కు చెందిన సభ్యులు సుమారు 300 మంది సభ్యులు పాల్గొన్నారు.